**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15.04.2021.**

# <u>డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి కళాశాల విద్యార్థులు మరియు యువతకు అవగాహన కలిగించిన టాస్క్‌ఫోర్స్</u>

విజయవాడ నగరంలో గంజాయి సేవించే వారికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలో వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో మరియు కళాశాలలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందితో అవగాహన కల్పించడం జరుగుతోంది.

ఈ క్రమంలో ది.15.04.2021వ తేదీన మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి నందు, క్రీస్తురాజపురం, ఆర్.సి.ఎం. చర్చికి సంబంధించిన ప్రదేశంలో స్థానికంగా ఉన్న విద్యార్థులు మరియు యువతకు, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల బారిన పడితే కలిగే అనర్థాల గురించి వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి శ్రీ డా॥కె.వి.శ్రీనివాసరావు, ఏసిపిలు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్, మాచవరం ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రభాకర్‌లు పాల్గొని కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మానవాళి పురోభివృద్ధికి పెనుభూతమైన గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత యొక్క ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి, భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయనే అంశంపై విద్యార్థులకు విపులీకరించడం జరిగింది. డ్రగ్స్ ప్రభావం వలన తల్లిదండ్రులు కష్టపడి చదివించి గొప్పవాళ్ళను చేయాలనుకున్న ఆశలు అడియాశలవుతున్నాయని మరియు వాటి బారిన పడితే భవిష్యత్తు ఏ విధంగా అంధకారం అవుతుందో అవగాహన కలిగిస్తూ, మాదక ద్రవ్యాలు సేవిస్తూ దొరికిన వారిపై చట్టరీత్యా విధించే శిక్షల గురించి తెలియజేయడం జరిగింది. అలాగే డ్రగ్స్ వినియోగానికి సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసు వారి దృష్టికి తీసుకునిరావాలని స్థానిక విద్యార్థులకు మరియు యువతకు తెలియజేయడం జరిగింది.

--x--